సూర్య
17వ వసంతంలోకి
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 16 డిసెంబర్ 2023
పేజీలు : 10

## డిసెంబర్ 30లోపు ఇస్తేమ ఏర్పాట్లు పూర్తి చేయాలి


జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

3 లో

# మీర్‌పేట్‌లో కృతజ్ఞత సభ

▸▸ కార్యకర్తలందరూ సబితా ఇంద్రారెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు ▸▸ శాసనసభ్యురాలుగా బాధ్యతగా పనిచేస్తా ▸▸ మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి






బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 15);

శాసన సభ్యురాలుగా బాధ్యతగా పనిచేస్తానని ఏ అవసరం ఉన్నా మీ ఆడ బిడ్డగా అందు బాటులో ఉంటానని మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్ వై ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన కృతజ్ఞతా సభకు హాజరై మాజీ మంత్రి మాట్లాడారు.... నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని ఆమె అన్నారు. మిగతా 2లో

## హెచ్ఎండీఏ కమిషనర్‌గా ఆమ్రపాలి


హెచ్ఎండీఏ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఆమ్రపాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః హెచ్ఎండీఏలో జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలి బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)లో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఆమ్రపాలి బాధ్యతలు చేపట్టారు. హెచ్ఎండీఏ కార్యదర్శి చంద్రయ్య, చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ డాక్టర్ బి. ప్రభాకర్ ఐఎఫ్ఎస్, ఎస్టేట్ ఆఫీసర్ కిషన్ రావు, ప్లానింగ్ డైరెక్టర్లు విద్యాధర్, శ్రీనివాస్, లీగల్ స్పెషలిస్ట్ యశస్వి సింగ్‌లతో పాటు హెచ్ఎండీఏ అధికారులు, సిబ్బంది జాయింట్ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె హెచ్ఎండీఏ ఉద్యోగుల సహకారంతో మరిన్ని కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం ప్రభుత్వం తనకు కల్పించిందని అన్నారు. తదుపరి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ)గా ఆమ్రపాలి బాధ్యతలు చేపట్టి కార్పొరేషన్ అధికారులతో సమావేశమయ్యారు.

# భద్రత శూన్యం.. పర్యవేక్షణ మృగ్యం

-ఇష్టారాజ్యంగా అనుమతులు.. -నియంత్రణ చర్యలేవీ.! -జాగ్రత్తలే శ్రీరామరక్ష..



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 15):రాజేంద్రనగర్ సర్కిల్ గగన్ పహాడ్ పరిశ్రామిక వాడ లోని కరాచీ బేకరీ వంటశాలలో గురువారం గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు.క్షతగాత్రుల్లో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది.గ్యాస్ లీకేజీతోనే ఈ ప్రమాదం జరిగిందని అనుమానిస్తున్నారు. ఇక్కడా ప్రమాదాలు..రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పలు చోట్ల బహిరంగంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తుండటం ప్రమాదాలకు కారణమవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా రీఫిల్లింగ్ చేసే క్రమంలో మంటలు వ్యాపించి సమీపంలోని దుకాణాలకు అంటుకుంటున్నాయి.. మిగతా 2లో

# సమాజంలో దివ్యాంగులు సాధారణ పౌరులతో సమానం

▸▸ అన్ని రంగాల్లో బాగా రాణిస్తూ స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారు ▸▸ దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు ▸▸ జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి కేతావత్ లలిత కుమారి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15)ః అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని (3 డిసెంబర్ 2023 ) పురస్కరించుకొని మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక బ్లాక్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి కేతావత్ లలిత కుమారి మాట్లాడుతూ... దివ్యాంగులను జూనియర్స్ ( 10 నుంచి 16 సంవత్సరాలు ), సీనియర్స్ ( 17 నుంచి 35 సంవత్సరాలు ) రెండు విభాగాలుగా విభజించి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. షాట్ పుట్, జావలిన్ త్రో, రన్నింగ్,చెస్, క్యారమ్స్, వీల్ చైర్స్ మొదలైన ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలపడం జరిగింది. అదేవిధంగా సమాజంలో దివ్యాంగులు సాధారణ పౌరులతో సమానంగా అన్ని రంగాల్లో బాగా రాణిస్తు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని అన్నారు. మిగతా 3లో

# మీర్‌పేట్‌లో కృతజ్ఞత సభ



**మొదటిపేజీ తరువాయి...** అభివృద్ధి జరగాలి అంటే అధికారంలో ఉండాలి అని ఏకైక నినాదంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి అమే ధన్యవాదాలు తెలిపారు. తన పనితీరు చూసి ప్రతిసారి మెజార్టీ పెంచుతూ పోతూ మూడోసారి భారీ మెజార్టీ తో గెలిపించిన ప్రజలందరి నమ్మకాన్ని నిలబెడ తానని అన్నారు. బాధ్యతగా పనిచేస్తానని ఏ అవసరం ఉన్నా మీ ఆడ బిడ్డగా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని ఈ ప్రాంత సమస్యలు తెలుసు... కాబట్టి వాటిని పరిష్కరిస్తానని మహేశ్వరం శాసనసభ్యురాలుగా గెలిపించిన ప్రజల గొంతు కగా ఉంటానని అన్నారు. మీ కాలనీకి వస్తా.. ప్రతి ఒక్కరినీ కలుస్తా.. మీతో నడుస్తా.. మీ కష్టాల్లో భాగం అవుతా అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి మన ప్రాంత అభివృద్ధి కోసం కృషి ఇవన్నీ కలిసి నా విజయం అని అన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా భారత రాష్ట్ర సమితికి ఇదేవిధంగా అండదండలు అందజేయాలని విజయానికి సహకరించిన పార్టీ నాయకులకు ప్రజాప్రతినిధులకు కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులకు ప్రజలందరికీ ఆమె పిలుపునిస్తూ ... ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు యువత కాలనీలా అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయ ముఖద్వార నిర్మాణానికి భూమిపూజ

★మాజీ సర్పంచ్ యాట నర్సింహ్మముదిరాజ్ ఆర్థిక సహకారంతో ఆలయ ముఖద్వార నిర్మాణం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామ వేణుగోపాలస్వామి ఆలయ ముఖద్వార నిర్మాణ పనులకు శుక్రవారం మాజీ సర్పంచ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్ ఆర్థిక సహకారంతో భూమిపూజ నిర్వహించారు. ఈ మేరకు స్వామివారి ఆలయ ముఖద్వార నిర్మాణానికి యాట నర్సింహ్మముదిరాజ్ సొంత ఖర్చులతో చేపట్టేందుకు ముందుకువచ్చి గ్రామ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు , ఎంపిటిసి బండి మంజులచంద్రమౌళి, పంచాయతి పాలకవర్గసభ్యులతో పాటు ఆలయ ధర్మకర్త వింజమూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ప్రధాన రహదారి వద్ద గ్రామస్థులతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. హైదరాబాద్ నగర చేరువలో ఉన్న కడ్తాల్ మండలం మక్తమాధారం వేణుగోపాలస్వామి ఆలయం దినదినాభివృద్ధి చెందుతున్నది. ఆలయ అభివృద్ధిలో భాగంగా ముఖద్వార నిర్మాణం చేపడుతున్నట్లు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాట నర్సింహ్మముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి గణేష్, కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అర్కోటం బాల్‌రాజ్, నాయకులు నర్సింహ్మగౌడ్, యాదగిరి, రామకృష్ణ,చెన్నయ్య, ప్రభాకర్, మహేందర్, నారాయణగౌడ్, కృష్ణయ్య, సాయిలు, రమేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 15): మండల పరిధిలోని సార్లరావులపల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రవీణ్ నాయక్ తమ్ముడు శ్రీనునాయక్ కుమారుని పుట్టినరోజు వేడుకల్లో శుక్రవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశ్వీరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జయేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, సర్పంచ్ రజిత ప్రవీన్ నాయక్, నాయకులు బర్కం వెంకటేష్ ,కొండల్ రెడ్డి,గోవర్ధన్ నాయక్, బాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## దాసర్లపల్లికి ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 15): కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సును పునరుద్ధరించాలని ఆర్టీసి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మంత్రి కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తూ గతకొన్ని రోజులు గ్రామానికి బస్ రావడం లేదని ఇదివరకు వచ్చే విధంగా కొనసాగించే విధంగా కృషి చేయాలని మంత్రిని కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు యుగేందర్ గౌడ్, శారద శేఖర్ ముదిరాజ్, ఎండి రహిజ్, శివశంకర్ గౌడ్, కృష్ణ, రాజేందర్, కాజా, రాములు, యాదయ్య, శేఖర్ గౌడ్, కృష్ణ గౌడ్, రాములు లింగమయ్య, రాజు, ఖాదర్‌పాషా, బాల్‌రాజ్, అలీషేక్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో సమస్యల పరిష్కారానికి చొరవ : కమిషనర్ బీ.శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ కార్యాలయంలో కౌన్సిల్ హాల్లో అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో పలు అభివృద్ధి పనులు, అన్ని కాలనీలలోని రోడ్లు, జీవీ పాయింట్స్, సానిటేషన్, వీధిదీపాల విషయంపై అధికారులకు, సిబ్బందికి పలు సలహాలు,సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.శివానంద్, ఎస్ఈ జీ.యాదయ్య, డిప్యూటీ ఈఈ రాజ్‌కుమార్, ఏఈ నిర్మల, జగన్ మోహన్, నరేష్, శ్రీనివాస్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రత శూన్యం.. పర్యవేక్షణ మృగ్యం

**మొదటిపేజీ తరువాయి...** మైలార్ దేవులపల్లి కాటేదాన్ పరిశ్రామిక వాడ టాటానగర్ లోని ఓ ప్లాస్టిక్ గోదాంలో ఈనెల డిసెంబర్ 11వ తేదీ ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది.గ్యాస్ లీకేజీ తోడవడంతో భారీగా మంటలు వ్యాపించాయి.సామగ్రి పూర్తిగా కాలిపోయింది. మైలార్ దేవులపల్లి కాటేదాన్ పరిశ్రామిక వాడ టాటానగర్ లోని పేపర్ ప్లేట్ల కంపెనీలో ఏడాది 2023 ఆగస్టు నెల 26 తేదీ అగ్నిప్రమాదం జరిగింది.ఆ సమయంలో అందులో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు.సామగ్రి దగ్ధమైంది. కాటేదాన్ పరిశ్రామిక వాడ టాటానగర్ లోనిపరుపుల గోదాంలో 2023 ఆగస్టు నెల 20 తేదీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు అంటుకొని పరుపుల గోదాం అగ్నికి ఆహుతి అయింది.దీంతో భారీ నష్టం సంభవించింది. గతంలో ఉప్పర్ పల్లిలోని ఓ కూలర్ గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించి 5 మంది కార్మికులు సజీవ దహనం అయి ఖాళీ బుడదయ్యారు.గ్యాస్ సిలిండర్ వాడకంవలనే ప్రమాదం జరిగింది. అప్పట్లో రాష్ట్రంలోనే ఈ ప్రమాదం సంచలం సృష్టించింది. గతంలో గగన్ పహాడ్ సుందర్ స్టీల్ కంపెనీలో బైలర్ పేలి మంటలు అంటుకొని ముగ్గురు కార్మిక మృతి చెందారు. కాటేదాన్ లో ఓ వాచ్ రిపేరింగ్ దుకాణంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి సామాగ్రి మొత్తం కాలి బూడిదై అగ్నికి అహుతయ్యాయి. జాగ్రత్తలే శ్రీరామరక్ష..– గ్యాస్ సిలిండరుకు బిగించిన రెగ్యులేటరును, పైపును తరచూ పరిశీలించాలి..– గ్యాస్ లీకేజీకి అవకాశం ఉన్నందున వినియోగం పూర్తయిన వెంటనే సరఫరా నిలిపివేయాలి..– బేకరీలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో రాత్రి వేళల్లో సీసీ కెమెరాలకు మినహా ఇతర గదులకు, ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేయాలి..– అగ్నిమాపక పరికరంతో పాటు గన్నీ సంచులు, నీళ్లు, ఇసుక అందుబాటులో ఉంచడం ద్వారా ప్రమాదం జరిగితే గన్నీ సంచిని నీటిలో తడిసి మంటలు ఆర్పేసే వీలుంటుంది..– వంట చేసే సమయంలో సిబ్బంది నూలు దుస్తులు ధరించాలి. సిల్క్ దుస్తులు త్వరగా మంటలు అంటుకునే గుణం కలిగి ఉంటాయి..రాజేంద్రనగర్ జరిగిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల వాడకంలో భద్రతను ప్రశ్నిస్తోంది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వాణిజ్య సముదాయాలు, ఆహార విక్రయశాలల్లో పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. గ్యాస్ వినియోగంలో నిబంధనలను యాజమాన్యాలు గాలికొదిలేస్తున్నాయి. సంబంధిత శాఖల పర్యవేక్షణ కొరవడింది. అధికారుల కళ్ల ముందే జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. చిన్న చిన్న తప్పిదాలతో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తోంది. చాలా చోట్ల బహుళ అంతస్థుల్లోని ఇరుకు గదుల్లో కొనసాగుతున్న బేకరీల నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. అందులో పని చేస్తున్న కార్మికులు, వినియోగదారులకు రక్షణ కరవైంది. అగ్నిమాపక పరికరాలను సమకూర్చుకోవడం లేదు. ఇష్టారాజ్యంగా అనుమతులు..బేకరీలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల నిర్వహణకు పురపాలక, ఆహార తనిఖీ శాఖ, అగ్నిమాపక శాఖల అనుమతి తప్పనిసరి.. నిబంధనలు అన్నీ పాటిస్తేనే ఈ శాఖలు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది.గ్యాస్ సిలిండర్లను గదుల్లో కాకుండా భవనం ముందు భాగంలో ఏర్పాటు చేయాలి. అక్కడి నుంచి పైపుల ద్వారా లోనికి గ్యాస్ సరఫరా చేసుకోవాల్సి ఉంటుంది. ప్రతి చోట అగ్నిమాపక సాధనం, గోనె సంచులు, ఇసుక, నీళ్లు అందుబాటులో ఉండాలి. వెలుతురు ఉన్న గదుల్లోనే ఆహార పదార్థాలు తయారు చేయాలి. పొగ కాలుష్యం రాకుండా ఎత్తయిన గొట్టాన్ని ఏర్పాటు చేయాలి. నియంత్రణ చర్యలేవీ.!రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బేకరీలు, హోటళ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.కనీస ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల భవనంపై భాగంలో గ్యాస్ సిలిండర్లను ఏర్పాటు చేస్తున్నారు. గొట్టాల ద్వారా గ్యాస్ సరఫరా చేయాల్సి ఉండగా ఎక్కడా అమలుకు నోచుకోవడం లేదు. కొన్ని చోట్ల బేకరీ పరిశ్రమల్లో పదార్థాల తయారీ, అమ్మకాలు ఒకే చోట నిర్వహిస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదు. ఆహార తనిఖీ అధికారులు చుట్టపు చూపుగా వెళ్తూ నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

## మధుయాష్కిగౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

కంటి ఆసుపత్రి , విద్యార్థులకు పండ్ల పంపిణీ : ఆంగోత్ వెంకటేష్



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 15): మండల పరిధిలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడు కి జన్మదిన శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ నిర్వాహకులు ఆంగోత్ వెంకటేష్ తెలిపారు. శుక్రవారం అనంతరం తక్కల్లపల్లి తండా గ్రామపంచాయతీ సమీపంలో సెయింట్ గ్రీగోరియస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు మరియు బాల గ్రామ్ కంటి ఆసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యలో బాగా నైపుణ్యం సాధించాలని కోరారు. మధుయాష్కి గౌడు బడుగు బలహీన వర్గాల నాయకుడని కంటి ఆసుపత్రిలో రోగులకు. విద్యార్థులకు ఆయన ఆదర్శం స్ఫూర్తి ప్రదాత అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పై స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. వైద్యులు. పప్పా. తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 30లోపు ఇస్తేమ ఏర్పాట్లు పూర్తి చేయాలి

★ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



ఇస్తేమ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.



అధికారులు, మత పెద్దలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః పరిగిలో నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి డిసెంబర్ 30లోగా ఏర్పాట్లన్ని పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. జనవరి 6 నుండి 8 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం ముస్లిం మత పెద్దలు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....అధికారులు, మత పెద్దలు సమన్వయంతో పనిచేస్తూ ఇస్తేమ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా కృషి చేయాలన్నారు. ఇస్తేమా కార్యక్రమానికి లక్షలాది మంది హాజరు అవుతున్న నేపథ్యంలో డివైడర్లతో కూడిన విస్తీర్ణమైన రోడ్లను ఏర్పాటు చేయాన్నారు. ట్రాఫిక్ అంతరాయం కాకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇస్తేమా కార్యక్రమం విజయవంతం దిశగా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంచినీరు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ తెలిపారు. విద్యుత్తు అంతరాయం లేకుండా తగినన్ని ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య పనుల విషయంలో పెద్ద మొత్తంలో సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిపిఓకు సూచించారు. ప్రతిరోజు సంబంధిత అధికారులు తమకు నిర్దేశించిన పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టాలని, పనులకు రైతులు సహకరించేలా ఒప్పించి ఏమైనా నష్టం జరిగిన క్రమంలో రైతులకు నష్ట పరిహారం చెల్లించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో విజయ్ కుమారి, డిఎండబ్ల్యుఓ సుధారాణి, డిపిఓ తరుణ్ కుమార్, మిషన్ భగీరథ ఇఇ శ్రీనివాస్ బాబు, తహసిల్దార్ ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, పరిగి డిఎస్పి కరుణ సాగర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# మీ సేవ నిర్వహణకు ధరఖాస్తులు ఆహ్వానం

● అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15)ః బొమ్మరాజ్ పెట్, దుద్యాల గ్రామాల్లో అర్హులైన అభ్యర్థులు మీసేవ నిర్వహణకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఒక ప్రకటన తెలిపారు. మీ సేవ నిర్వహణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డిగ్రీ అర్హతతో పాటు కంప్యూ టర్ పరిజ్ఞానం కచ్చితంగా ఉండాలని ఆయన తెలిపారు. అభ్యర్థులు స్థానికులై ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు డిసెంబర్ 20వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తమ అర్జీలను కలెక్టర్ కార్యాలయంలోని ఈ డిస్టిక్ మేనేజర్ (ఈడీఎం)కు అందజేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



ఉపాధ్యాయులుగా మారిన చిన్నారులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మంతు మాట్లాడుతూ... విద్యార్థులు చదువులో రాణించాలని, చిన్నతనం నుండి చదువుపట్ల ఆసక్తిని పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా వారికి మంచి విషయాలు తెలుస్తాయని, సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంత ఉందో తెలుస్తుందని అన్నారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేది గురువేనని తెలిపారు. విద్యార్థులు గురువులను గౌరవించాలని, తల్లిదండ్రులను పూజించాలని, సమాజంలో ప్రతి ఒక్కరికి గౌరవించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిద పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజంలో దివ్యాంగులు సాధారణ పౌరులతో సమానం

మొదటి పేజి తరువాయి

అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసే వ్యక్తులు విజయాలను సాధిస్తే, ప్రతికూలతలను అదిగమిస్తూ అసమాన విజయాలను సాదించే దివ్యాంగులు ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని అన్నారు. దివ్యాంగులను ముందుకు నడిపించెందుకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తామే నిలబడాలని మనోస్థైరం పెరగడమే కాక వారిలో ఉన్న ఆత్మస్థైర్యానికి ఇలాంటి ఆట పోటీలు నిర్వహించడం వల్ల వాళ్లలో ఉన్న ఆభద్రత భావం పోతుందన్నారు. అంతేకాక ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున దివ్యాంగులను అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ వారిని అన్ని విధాలా ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లా స్థాయి ఆటల పోటీల లో పాల్గోన్న వారందరు రాష్ట్ర స్థాయిలో కూడా అద్భుతమైన విజయాలను సాదించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి హనుమంతరావు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని దివ్యాంగులందరికీ జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయమని, ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తామే నిలబడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిఆర్డిఏ అడిషనల్ పీడీ నర్సింలు, చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ ప్రియదర్శిని, జయరాం రేణుక, వెంకటేశ్వరమ్మ, సీనియర్ అసిస్టెంట్ జహీరుద్దీన్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ చెందిన పీఈటీలు, వికారాబాద్ జిల్లాకు చెందిన దివ్యాంగులు మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇస్తేమ ఏర్పాట్లను పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్

ఇస్తేమ ఏర్పాట్లను పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః పరిగి మున్సిపల్ పరిధిలోని న్యామత్ నగర్ సమిపంలో నిర్వహిస్తున్న రెండు రాష్ట్రాల్ల దీని ఇస్తేమా ఏర్పాట్లను శుక్రవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇస్తేమ కార్యక్రమానికి ప్రభుత్వం తరపున రూ. 2.45 కోట్లు నిదులను మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంకా ఎలాంటి అవసరం ఉన్నా ప్రభుత్వం తరపున అందించడానికి సిద్దంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ్మంలో నిర్వహకులు,మైనార్టీ నాయకులు, పాల్గొన్నారు.



ఇస్తేమ ఏర్పాట్ల గురించి చర్చిస్తున్న పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్

# కుల్కచర్లలో ఓటర్ల జాబితాను సవరించాలి

★ బిజెపి మండల అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్



వినతి పత్రం అందిస్తున్న స్థానిక నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాను సవరించాలని కుల్కచర్ల మండల బీజేపీ అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల డిప్యూటీ తహసీల్దార్ రమేశ్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుల్కచర్ల మండల కేంద్రంలో 8 పోలింగ్ బూతులు ఉన్నాయని, బూతుల వారిగా ఓటర్ల జాబితాను సవరించాలని తెలిపారు. ఒక పోలింగ్ బూతుకు చెందిన ఓటరు మరొక పోలింగ్ బూత్లో నమోదు చేశారని ఇలా చేయడం వలన ఓటు వేయడానికి ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏ వార్డు వారికి ఆ వార్డులో, ఆ పోలింగ్ కేంద్రంలోనే ఓటు హక్కు వినియోగించుకునే విదంగా చూడాలని తెలిపారు. ఒక పోలింగ్ బూతులో ఉండవలసిన వ్యక్తిపేరు మరొక పోలింగ్ బూతులో నమోదు చేయబడిందని అన్నారు. ఆదేవిదంగా ఒక వ్యక్తి పేరు రెండు, మూడు పోలింగ్ బూతుల్లో నమోదు చేయబడిందని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ వార్డుల వారిగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మోర్చా మండల అధ్యక్షుడు గుడాల వెంకటేశ్, సీనియర్ నాయకులు నీరటి కర్ణయ్య, వార్డు సభ్యులు కాటన్ పల్లి మైపాల్, మండల ట్రెజరర్ కొండ ఆంజనేయులు, బూత్ కమిటి అధ్యక్షుడు పీరంపల్లి మల్లేశ్, జోగు రాంచంద్రయ్య, బూరకొండ సత్యం పాల్గొన్నారు.

## దొంగను వెంటాడి పట్టుకున్న పాత్రికేయుడు గుర్రం రమేష్‌ను అభినందించిన ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి



గుర్రం రమేష్‌ను సన్మానిస్తున్న ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 15): మహిళ చేతిలో నుండి బంగారం, నగదును లాక్కొని పారిపోతున్న దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘట్‌కేసర్ ప్రాంత పాత్రికేయుడు గుర్రం రమేష్‌ను ఘట్‌కేసర్ మండల పరిషత్ అధ్యక్షులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి శుక్రవారం తన చాంబర్‌కు ఆహ్వానించి శాలువాతో సన్మానించి అభినందించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని సౌత్ ఇండి యన్ బ్యాంకులో మౌలాలి హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఆవుల విజయలక్ష్మి ఇటీవల కుదువపెట్టిన తన **పది తులాల బంగారం**ను గురువారం సాయంత్రం విడిపించుకోవడంతో పాటు తన వద్ద ఉన్న **నగదు**తో బ్యాంకు బయటకు వస్తుండగా ఓ దొంగ ఆమె చేతిలోని బ్యాగును లాక్కొని పారిపోతుండగా అటుగా బైక్‌పై వెళ్తున్న పాత్రికేయుడు గుర్రం రమేష్ గమనించి దొంగను వెంటాడి పట్టుకొని బంగారం, నగదును బాధిత మహిళకు అప్పగించి, దొంగను పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు ఆయనను ఎంపిపి అభినందించారు.

# అంతర్జాతీయ సదస్సు పరిశ్రమ పరిజ్ఞానాన్ని పెంచుతుంది..

## డాక్టర్ అశోక్ అసోసియేట్ ఆర్ అండ్ టి డైరెక్టర్ ఇస్రో



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 15); అంతర్జాతీయ సదస్సు పరిశ్రమ పరిజ్ఞానాన్ని పెంచుతుందని నెట్ వర్కింగ్ సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తుందని డాక్టర్ అశోక్ అసోసియేట్ ఆర్ అండ్ డి డైరెక్టర్ ఇస్రో తిరుమనంతపురం అన్నారు. శుక్రవారం నాడు ఎం వి ఎస్ ఆర్ (మాతృశ్రీ) లో కంప్యూటర్సనల్ ఇంటిలిజెంట్స్ పురోగతి ఒకటవ అంతర్జాతీయ సమావేశం నాదర్గుల్లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల మాటూరు వెంకట సుబ్బారావు కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్మెంటు ఆధ్వర్యంలో అడ్వాన్సస్ ఇన్ కంప్యూటర్ ఇంటిలిజెంట్స్ పై మొదటి అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.... 2023 డిసెంబర్ 15 నుండి 16 వరకు నిర్వహిస్తున్న ఈ సదస్సు గణన మేధస్సులో ప్రస్తుత పోకడలను చర్చించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్లోబల్ ఐటీ నిపుణులు విద్యావేత్తలు పరిశోధకులు మేధావులు, విద్యార్థులను ఒకచోట చేర్చిందని, అంతర్జాతీయ సదస్సు పరిశ్రమ పరిజ్ఞానాన్ని పెంచుతుందని నెట్వర్కింగ్ సాంస్కృతిక మార్పుని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా డాక్టర్ గౌతమ్ మహా పాత్ర డైరెక్టర్ ఆర్ సి ఐ, డి ఆర్ డి వో హైదరాబాద్ కీ నోటు స్పీకర్గా డాక్టర్ పరాగ్ కులకర్ణి ప్రొఫెసర్ ఏ ఐ మరియు ఇన్నోవేషన్ స్టాటజీ టోక్యో లు పాల్గొన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ అశోక్ మాట్లాడుతూ... జిపి టి మూడు వంటి ఎల్ ఎల్ ఎం స్టార్టప్ లకు ఐడియా జనరేషన్ మార్కెట్ రిసర్చ్ ప్రోటో టైపు ప్రాసెస్ డెవలప్మెంట్ రిప్యూటీ టాస్కులకు ఆటోమేటిక్ చేయడం మొదలైన వివిధ మార్గాలలో విపరీతంగా సహాయ పడతాయని అన్నారు. డాక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... మనుషులు యంత్రాలను సృష్టిస్తున్నారని ఇప్పుడు యంత్రాలు మనుషులు నేర్చు కుంటున్నారని అన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయం జపాన్ డేటా సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ఎమ్మెల్యే చెందుతున్న సాంకేతికతల ను హైలైట్ చేయడానికి ప్రయత్నిస్తుందని ఇది ముఖ్యమైన అంతర్దృష్టిలను ఇస్తుందని, సంక్లిష్టమైన ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. గణనీయమైన అంతర్దృష్టలను ఇస్తుందని మరియు గణనా మేధాస్లో భవిష్యత్తు పరిశోధనలకు పాల్గొనే వారి ఆలోచనలను రేకెత్తించి చర్చలలో పాల్గొనడానికి ఒకే ఆలోచన ఉన్న వ్యక్తులతో నెట్వర్క్ చేయడానికి ఐటీ రంగంలో అభివృద్ధి చెందుతున్న ధోరణుల పై గ్లోబల్ ప్రసంగాలకు సహకరించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సమావేశం దాని కార్యకలాపాల గురించి మరింత సమాచారం కోసం అధికార వెబ్సైట్లో సందర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి వచ్చిన మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె. పి. శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ పి.వీ. కశ్యప్,సెక్రటరీ ఎం. కృష్ణమోహన్, సహకార దర్శి వాసుదేవరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కనకదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్టి ఎస్ పాల్గొన్నారు. పరి శోధన ఆవిష్కరణలో ఎం వి ఎస్ ఆర్ ని ముందంజలో ఉంచడంలో వారి దూర దృష్టి గల నాయకత్వం కీలకమైందని అభినందించారు. సదస్సుకు చైర్ డాక్టర్ కే. వేణుగోపాల్ రావు, ఐటి హెచ్ ఓ డి డా. ఏ వి కృష్ణ ప్రసాద్, కన్వీనర్ గా విజయభాస్కర్ ,కో కన్వీనర్ గా ఈ ప్రతిష్టాత్మకమైన సదస్సు నిర్వహించడంలో పాలుపంచుకున్నారు.

### మధుయాష్కి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచారకమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్‌కు కందుకూరు మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మధుయాష్కి జన్మదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రచారకమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి,కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు సబావత్ కృష్ణ నాయక్‌ల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మధన్‌పాల్‌రెడ్డి, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మహేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 15) : హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను శుక్రవారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ కలిసి పరామర్శించారు. కేసీఆర్‌ను ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలోకి తిరిగిరావాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు.

### దేవాదాయశాఖ భూమిని స్వాధీనపర్చుకున్న అధికారులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 15) ః చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామంలో శ్రీమహాదేవ స్వామి దేవాలయంకు సంబంధించిన భూములు సర్వే నెం.195లో 5ఎకరాల5గుంటలు, 196లో 3ఎకరాల12గుంటలు మొత్తం 8ఎకరాల 17గుంటల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దేవాలయంకు సంబంధించిన భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నందున శుక్రవారం చేవెళ్ల తహసీల్దార్, ఆర్ఐ, దేవాదాయ శాఖ ఈవో నరేందర్, గ్రామ సర్పంచ్ భానుతేజ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్థులు గోపాల్, లక్ష్మినారి, శ్రీశైలం, రాములు, అనిల్‌కుమార్, హరికృష్ణ, మల్లారెడ్డి సమక్షంలో రద్దు చేసి దేవాదాయ శాఖ ఆధీనం చేసుకున్నారు.

### భూసమస్యలను పరిష్కరించాలి

#### మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15) : ధరణిలో నెలకొన్న భూసమస్యలను పరిష్కరించాలని బండలేమూర్ గ్రామ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా భవన్‌లో జరిగిన ప్రజావాణిలో గురువారం బండలేమూర్ గ్రామ రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి ఏర్పడి నాలుగైదు సంవత్సరాలు గడుస్తున్నా భూ సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి మొరపెట్టుకున్న ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో భూసమస్యలు పరిష్కారం కాలేదని, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలోనైనా ధరణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం ఇబ్రహీంపట్నం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఆయన వెంట రైతులు మలం దశరథ, మలం జంగయ్య, గుండాలు, పార్వతి, పెంటయ్య, ఎల్లయ్య, రాములు, అంజయ్య, లక్ష్మమ్మ, కళమ్మ, సుగుణమ్మ, మంగమ్మ ఉన్నారు.

### 18వ వార్డులో సమస్యలను పరిష్కరించాలి

#### కార్పొరేటర్ గోకల శ్రీలత సురేష్‌గౌడ్




గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డులో వివిధ కాలనీలలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని సమస్యను పరిష్కరించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ గోక రి శ్రీలత సురేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని సమస్యలను కమిషనర్ శరత్‌చంద్రను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డులో స్ట్రీట్ లైట్స్,డ్రైనేజీలు, రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. కావున వార్డుపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటిని పరిష్కరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మధు యాష్కీ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

#### ఎంఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు సామిడి గోపాల్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 15); తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామిడి గోపాల్ రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి శుక్రవారం పుష్పగుచ్ఛం ఇచ్చి శాంతి కపోతాన్ని ఎగర వేయించి అనంతరం వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ నాయకులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు ధరవత్ స్వామి నాయక్, నక్కల బాలకృష్ణ గౌడ్, సెక్రటరీ వరికుప్పల శివ, దేవరపల్లి ఆదిరెడ్డి, సాయిరెడ్డి, నితిన్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15) : రాజేంద్రనగర్ డిపో జనరల్ మేనేజర్‌ను కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలారి ప్రేమ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. బైరాగిగూడ నుంచి మెహదీపట్నం వరకు బస్సు సౌకర్యం పెంచాలని కోరారు. డిపో జీఎం సానుకూలంగా స్పందించి మరిన్ని బస్సు సర్వీసులను పెంచుతామని హామీ ఇచ్చారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తనయుడు కన్నె స్వామి బుర్ర వినయ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ ఓల్డ్ విలేజ్‌లోని జానవి ఎన్‌క్లేవ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్లు, నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి ఆలోచన ముగ్గురి తోడ్పాటు

## కలగలసి అనంతగిరి "గిరి" ప్రదక్షిణ



అనంతగిరి గిరి ప్రదిక్షణ చేస్తున్న దృశ్యం(ఫైల్).

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్15)ః ఒక ఐడియా ప్రపంచాన్నే మార్చి వేస్తుంది అన్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు సదానంద్ రెడ్డి కి వచ్చిన ఓ ఆలోచనే అనంతగిరి "గిరి ప్రదక్షిణ". వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ దేవాలయ ప్రాముఖ్యత, విశిష్టతను పరిరక్షించాలని సదుద్దేశంతో హిందు ఆధ్యాత్మికవాదులతో కలిసి గిరి ప్రదక్షిణ కార్యక్రమం చేపడితే బాగుంటుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు టి.సధానంద రెడ్డి,ఉపాధ్యాయుడు అంజిరెడ్డి, పాత్రికేయ మిత్రులు అమ్రాది నర్సింహులు, శ్రీనివాస్ ల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం బాగుంటుందని ఓ నిర్ణయానికి వచ్చిన ఈ నలుగురు అనంతగిరి గిరి ప్రదక్షిణ కు 2019లో శ్రీకారం చుట్టారు. 2020లో కరోనా రావడంతో గిరి ప్రదక్షిణ కార్యక్రమం చేపట్టలేకపోయారు. తదనంతరం 202వ సంవత్సరంలో రెండోసారి, 2022వ సంవత్సరంలో మూడోసారి, తాజాగా 2023వ సంవత్సరం డిసెంబర్ 7వ తేదీన నాలుగోసారి నిర్వహించారు. ప్రతి సంవత్సరం అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ



గిరి ప్రదిక్షణకు రూపకల్పన చేసింది వీరే..

స్వామి కార్తిక మాస జాతర ముగింపు రోజున అనంతగిరి గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

**★25 కిలోమీటర్ల పాదయాత్ర.....**

అనంతగిరి గిరి ప్రదక్షిణ సుమారు కిలోమీటర్ల మేర పాదయాత్ర ఉంటుంది. వికారాబాద్ పట్టణం, రాజీవ్ నగర్ కాలనీ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అక్కడి నుండి మేకల గండి శుభం ఫంక్షన్ హాల్‌కు

● విజయవంతంగా కొనసాగుతున్న అనంతగిరి గిరి ప్రదక్షిణ

చేరుకుంటారు. మళ్లీ అక్కడి నుండి గోధుమగుడా,జైదుపల్లి ,కెరెల్లి గ్రామానికి చేరుకుంటారు.కెరెల్లి గ్రామం నుంచి శ్రీ రామలింగేశ్వర దేవాలయం వద్దకు పాదయాత్ర చేరుకుంటుంది. బుగ్గలోని ప్రసిద్ధ రామలింగేశ్వరం దర్శించుకుని అనంతగిరిపల్లి నుంచి రిక్షా కాలనీ మీదుగా బండ బావి ఆలయానికి చేరుకుంటారు. అక్కడినుండి శ్రీ అనంత పద్మనాభ స్వామి పుష్కరిణికి చేరుకొని





గిరి ప్రదక్షిణ రూట్ మ్యాప్.

అనంత పద్మనాభ స్వామిని దర్శించుకుంటారు. ఇలా సుమారు 25 కిలోమిటర్ల మేర పాదయాత్ర చేసి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారు.

**★గిరి ప్రదక్షిణలో పాలుపంచుకుంటున్న ప్రముఖులు.....**

ఎంతో విశిష్టత కలిగిన గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తున్నారు. ముఖ్యంగా నవాబుపేట మండల కేంద్రము గల మాణిక్ ప్రభు సంస్థాన పీఠాధిపతి బాల మార్తాండ మహారాజ్ , వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, వికారాబాద్, చేవెళ్ల ఎమ్మెల్యేలు, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్, బిజెపి జిల్లా అధ్యక్షుడు టి. సదానందరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ టి. శ్రీదేవి, బిజెపి పార్టీ



గిరి ప్రదిక్షణలో పాల్గొన్న మహిళ భక్తులు(ఫైల్).

నాయకులు, హిందూ జనశక్తి వ్యవస్థాపన జాతీయ అధ్యక్షుడు లలిత్ కుమార్, నాయకులు, విహె చ్‌పి నాయకురాలు వాణి సక్కుబాయి, చిలుకూరు బాలాజీ దేవాలయ పూజారి సురేష్, హిందుత్వవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని అనంతగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని చేస్తున్నారు. గీతా వాహిని, సత్యసాయి సేవా సమితి, ఆధ్యాత్మిక సేవా మండలి, అష్టలక్ష్మి దేవాలయ సేవా మండలి ఆధ్యాత్మిక మండలి సభ్యులు కూడా గిరి ప్రదక్షిణలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. చేవెళ్ల పార్లమెంట్ మాజీ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మొబైల్ టాయిలెట్లను సమకూరుస్తున్నారు.

**★అనంతగిరి దేవాలయ పరిరక్షణే ముఖ్య ఉద్దేశంఃబీజేపీ జిల్లా అధ్యక్షుడు టి.సధానందరెడ్డి**

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరి లోగల ప్రముఖ శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయ పరిరక్షణే తమ ముఖ్య ఉద్దేశమని భారతీయ జనతా పార్టీ



గిరి ప్రదక్షిణ బృందం(ఫైల్).

వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు టి. సదానంద రెడ్డి తెలిపారు. అటవీ శాఖ రెవెన్యూ శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల అధికారుల నుండి ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, అదేవిధంగా ఆలయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అనంతగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. అనంతగిరి దేవాలయం గురించి విష్ణుపురాణం, మార్కండేయ పురాణంలలో ప్రస్తావన ఉందన్నారు. ప్రభుత్వ శాఖలు ఏర్పడక ముందే దేవాలయం నిర్మించబడిందన్నారు. శ్రీశైలంలో మాదిరిగా అనంతగిరిలో శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఉన్న ప్రాంతంలో 30 నుంచి 40 ఎకరాల భూమిని ఆలయానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి ● ఎంపీటీసీ పద్మ రఘు గౌడ్

● ఇప్పాయిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అనురాధ బాల్ రెడ్డి, ఎంపిటిసి పద్మ రఘు గౌడ్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిప ల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకుండా ప్రభు త్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రా ల్లోనే వరి ధాన్యం అమ్ముకోవాలని చెప్పా రు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పినమోని చంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, స్కూల్ చైర్మన్ నర్సింలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రామయ్య, సంఘం అధ్యక్షులు జంగం మల్లయ్య, స్థానికులు బాలకృష్ణయ్య, చిన్నయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, చంద్రయ్య, మల్లయ్య, మొగులయ్య, పోశయ్య, శంకర్, నర్సింలు, రైతులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్థానిక నాయకులు

## ఎన్నికలు సజావుగా సాగేలా...

## అఖిల పక్షం నాయకులతో జిల్లా అడిషనల్ కలెక్టర్ సమావేశం

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 15): రాబోయే ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాల ని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ కోరారు. శుక్రవారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, షెడ్యూల్‌ను అనుసరించి రాబోయే ఎన్నికల నేపథ్యంలో నోటిఫికేషన్ వెలువడుతుందని అన్నీ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియామవళిని పాటించాలనితెలిపారు. సమావేశంలో కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్, బొంరాస్‌పేట్ తహసీల్దార్ వెంకటేశ్, డిప్యూటి తహసీల్దార్‌లు సురేశ్‌కుమార్, శివకుమార్‌గుప్త, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కృష్ణంరాజు, ఎస్సీ.గుల్షన్, రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

# ప్రభుత్వ భూములలో పేదలకు వల నాయకులు భళా



-ఇష్ట రాజ్యాంగ ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు

-యధేచ్ఛగా కాలువను పూడ్చి చదును చేసిన కబ్జారాయుళ్లు

-స్పందించని రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు

-పేదల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్న రియల్టర్లు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్15):అంతులేని అక్రమ నిర్మాణాలకు జల్ పల్లి మున్సిపాలిటీ అడ్డాగా మారుతుంది.సొమ్మొకరిది సోకోకరిది అన్న చందంగా పేదల పేరుతో జల్ పల్లి పెద్ద చెరువు కట్ట కింద వేలుస్తున్న అక్రమ నిర్మాణాలు.మున్సిపాలిటీలోని అనేక ప్రభుత్వ స్థలాలను ఇష్ట రాజ్యాంగ కబ్జా చేస్తున్నారని జల్ పల్లి మున్సిపాలిటీ లోని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ పెద్ద చెరువు కట్టకింద గల సబితా ఇంద్రారెడ్డి కాలనీ సర్వేనెంబర్ 223లో గల ప్రభుత్వ భూమిలో గతంలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిరుపేదల కోసం కొంతమందికి పట్టాలు ఇచ్చారు.ఇదే అదునుగా భావించి కొంతమంది రియల్టర్లు,పేదల పేరు చెప్పుకొని కబ్జాలు చేసి పేదల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నారు.ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో మున్సిపాలిటీలలో కనీసం పేదలకు తమ పిల్లల భవిష్యత్తు కోసం కూడా ప్రభుత్వ భూమి ఉండదేమోనని చింతిస్తున్నారు. ఫిరంగి నాలను సైతం వదలని కబ్జా రాయుళ్లు

జల్ పల్లి మున్సిపాలిటీ లో గల సబిత ఇంద్రారెడ్డి కాలనీ పెద్ద చెరువు కట్ట కింద గల సర్వే నెంబర్ 223 సబితా ఇంద్రారెడ్డి కాలనీలో ప్రభుత్వ భూములో కబ్జాలు ఇష్ట రాజ్యాంగ కొనసాగుతున్నాయి.పేదల పేరు చెప్పుకొని కొంతమంది కబ్జా రాయుల్లు తమకు నచ్చిన రీతిలో కబ్జాలు చేసి పేదల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నారు.చెరువుల కాలువలు సైతం కబ్జా చేసి పేదలకు 50 వేల నుండి లక్ష రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా కొనసాగిన కొన్ని ప్లాట్ల భూములలో నిరుపేదలు ఒకరినికోరు పోట్లాడి కేసుల బారిన పడిన రోజులు ఉన్నాయి. కొంతమంది రీయల్టర్లు,నాయకులు,అధికారులు కుమ్మక్కై పేదలకు ఇచ్చిన భూమిపై పేదల కష్టాన్ని సొమ్మ చేసుకుంటున్నారు.మరికొందరు చెరువు కాలువనే కబ్జా చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మండల రెవెన్యూ అధికారులు,ఇరిగేషన్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోవడంలేదని స్థానికంగా ఉన్న ప్రజలు తెలుపుతున్నారు.ఇక్కడున్న స్థానిక కౌన్సిలర్,భాషమ్మ ప్రజాప్రతినిధులు, అధికారులు పేదలకు న్యాయం చేకూరుస్తలేరని వాపోతున్నారు జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు. స్థానికంగా ఉన్న ప్రజలకు భూములు లేక ఇబ్బందులు పడుతుంటే స్థానికేతురులకు భూములు అమ్మడం పట్ల,ఇటు అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంలో అంతర్యామేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ పెద్ద చెరువు కట్ట కింద జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు ఎలాంటి పొంతన లేకుండా నిర్మాణాలు జరుగుతుండడంతో అధికారులు పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయనీ జల్ పల్లి ప్రజలు తెలుపుతున్నారు.ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోని పేదలకు న్యాయం జరగాలని కోరుతున్నారు జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు.ఈ విషయంపై స్పందించిన బాలాపూర్ ఎమ్మార్వో మాధవి రెడ్డి త్వరలోనే కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కసిరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం సమగ్రాభివృద్ధి

**- మాడ్గుల ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15): స్వార్ధచింతన లేకుండ అహర్నిషలు ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని మాడ్గుల ఉపసర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు అన్నెపాక (మిద్దె) రాములు అన్నారు. మాడ్గుల మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ సూధిని కొండల్‌రెడ్డి పిలుపుమేరకు ప్రతి కార్యకర్త సైనికుడివలే కాంగ్రెస్ 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించి చైతన్యపర్చడం జరిగిందని వివరించారు. ఈమేరకు కల్వకుర్తిలో కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందితే తలనీలాలు సమర్పించుకుంటానని మాడ్గుల మండలం సంద్రాల్లగడ్డ గ్రామపంచాయతి రెడ్డిపురానికి చెందిన ఆరోగ్యరెడ్డి శ్రీశైలం మల్లికార్జునస్వామికి మొక్కుకోగా శుక్రవారం తనతో పాటు కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్, బావండ్లపల్లి నర్సింహ్మా, అన్నెపాక మహేష్, కోనాపురం రమేష్, జింకల జంగయ్యలతో కలిసి ఆరోగ్యరెడ్డి మొక్కుబడులు తీర్చుకోవడం జరిగిందని ఉపసర్పంచ్ రాములు వివరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో కల్వకుర్తి సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే కసిరెడ్డి శాయశక్తులా కృషిచేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం పట్ల మొక్కు చెల్లింపు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15): అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుతూ మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి గ్రామ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రామలింగేశ్వరస్వామికి మొక్కుకొన్నారు. ఈ మేరకు వారి కోరిక ఫలించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ శుక్రవారం గ్రామ కోఆప్షన్ సభ్యులు మారంపల్లి సోమయ్య, కాంగ్రెస్ , యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, మల్లోజు మధుచారి, సురిగి శివ తదితరులు రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్ధి కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ఓటర్లకు, అదే విధంగా తెలంగాణలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది ప్రజా ప్రభుత్వం?

**దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే గోవినోళ్ల మధుసూధన్ రెడ్డికి శుభాకాంక్షలు**

**పుష్పగుచ్ఛం ఇస్తున్న పార్టీ నేతలుకోరని దయానంద్ ( డేవిడ్ )**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 15 ):దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే గోవినోళ్ల మధుసూధన్ రెడ్డిని రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు .మణికొండలోని ఎమ్మెల్యే నివాసంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ ( డేవిడ్ ) ఆధ్వర్యంలో పలువురు నేతలు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కోరని దయానంద్ ( డేవిడ్ ) మాట్లాడుతూ...అభివృద్ధికి నిరంతరం కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని , ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా సేవకులుగా పని చేయడానికి ముందుంటామని తెలిపారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు తమకు నచ్చినట్టుగా ఏ రాజకీయ పార్టీలకు చెందిన వారైనా పార్టీలకతీతంగా స్వేచ్ఛగా తమ పనులు తాము చేసుకోవచ్చు అని తెలిపారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందని, ఎవరికి భయపడేవాల్సిన అవసరం లేదన్నారు.పార్టీలకు అతీతంగా ఎవరైనా సమస్యలు పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీని సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు.నిన్నటి వరకే రాజకీయాలుని ఇక నుంచి నియోజకవర్గ అభివృద్ధి నినాదంతో అందరం కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధికి బాటలు వేసి రాజేంద్రనగర్ ను అభివృద్ధి కి ఐకాన్ గా మార్చుకుందాం అని ఆయన చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోరే పార్టీ అని ప్రజల ముందుకు సంక్షేమాన్ని తీసుకెళ్లడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ముఖ్యంగా ప్రజలు,అధికారులు అందరూ చట్టానికి లోబడి పని చేయాలని, సమస్యలు కావాలని సృష్టించిన వారికి చట్టపరమైన చర్యలు కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని కోరని దయానంద్ హెచ్చరించారు. ప్రజలంతా ఏ సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకువస్తే ప్రజల సమస్యలు తప్పకుండా తీరుస్తామని వివరించారు.ప్రజా ప్రభుత్వం అంటే ఏమిటో రెండు రోజుల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నిరూపించారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతిభవన్ గడీలను బద్దలు కొట్టి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయడం జరిగిందని, ఆర్టీసీ బస్సులలో మహిళలందరూ ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. మహిళలందరికీ ఎంతో ఉపయోగపడే ఈ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.రాబోయే రోజుల్లో మహాలక్ష్మి పథకం కింద వెయ్యి కొత్త బస్సులు ఏర్పాటు చేసే ఆలోచనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని, సంక్రాంతి నాటికి కొత్త బస్సులతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో శివ , నరేందర్, కోరని మహాత్మా , చలపతి , తదితరులు ఉన్నారు.

## తుమ్మల నాగేశ్వరరావుని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మస్నా రవికుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్15):తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ శాఖ మంత్రి, చేనేత జౌలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు గూడూరు చేనేత విభాగం అధ్యక్షులు శ్రీనివాస్ నేత, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవికుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఏలే నరేందర్ నేత, నర్సింగ్ రావు నేత, రంగారెడ్డి జిల్లా చేనేత భాగం ఉపాధ్యక్షులు అశోక్ నేత.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీతోనే చేనేత కార్మికులకు సరైన ఉపాధి కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చేనేత భాగం అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

● మహిళ సాధికారత కేంద్రం సమన్వయ కర్త... ప్రియాంక
● భేటి పడావో– భేటి బచావోపై బాలికలకు అవగాహన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని,బాలికల పరి రక్షణ, మన అందరిదని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త ప్రియాంక అన్నారు.మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం.కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాల మల్కాజిగిరి లో 'భేటి పడవో ... భేటి బచావో ' పై అవగాహన కార్యక్రమం పాఠశాల బాలికలతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఇందులో బేటీ బచావో – బేటీ పడావో, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఆడపిల్లల హక్కులు, చట్టాలు, బాధ్యతలు, పరిశుభ్రత, రక్తహీనత, నివారణ పై పోస్టర్లతో ప్రత్యేక కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ...మహిళలు సమాజంలో అన్ని రంగాలలో ముందుండాలని, ఆడపిల్లలు లేకుండా సమాజం లేదని, ఆడపిల్లల పట్ల చిన్నతనం నుంచే ప్రేమ, ఆప్యాయత చూపి చదువుల్లో రాణించేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.. బాలికలకు తమ హక్కుల గురించి తెలుసుకోమన్నారు. పిల్లలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్ లో పిల్లలు గొప్పగా ఎదగాలన్నారు. అమ్మాయిలను కూడ అబ్బాయిలతో సమానంగా చూడాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ కో– ఆర్డినేటర్ ప్రియాంక, జెండర్ స్పెషల్ లిస్ట్ వాసవి, సవిత ఫైనాన్సియల్ లీటరసీ శ్రావణి అన్నారు.ఈ కార్యక్రమంలో ఫైనాషల్ లీట్రేసీ శ్రావణి సుకన్య సమృద్ధి యోజన, ప్రభుత్వా స్కీమ్స్, బాలికలకు మెన్స్ టవల్ హైజీనీ గురించి వివరించారు. మరియు బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, పోక్సో చట్టం, చైల్డ్ లైన్, హెల్ప్ లైన్ నంబర్ 100,181,1098,14567,155326పై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మహిళా సాధికారత బృంద సభ్యులతో పాటు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# నేడు మేడ్చల్ కలెక్టరేట్‌లో జాబ్ మేళా

● నిరుద్యోగ యువతీ – యువకులు సద్వినియోగం చేసుకోవాలి
● జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి ఎం.వై. నిర్మల



మేడ్చల్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో గల నిరుద్యోగ యువతి యువకులకు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 16న, శనివారం ఉదయం 11 గం.ల నుంచి మధ్యాహ్నం2 గం.ల వరకు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం రూమ్ నంబర్: ఎస్–9, రెండవ అంతస్తు, అంతాయపల్లి, శామీర్ పేట, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాబ్ మేలా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి కల్పన ఆధికారి ఎం.వై. నిర్మల తెలిపారు. శనివారం ఆమె ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేస్తూ, ఈజాబ్ మేళా లో రిలయన్స్ జియో హైదరాబాద్ కంపెనీలో జియో పాయింట్ అసిస్టెంట్ మేనేజర్, ఎంటర్ ప్రైస్ సేల్స్ ఆఫీసర్,జియో డిజిటల్స్ సేల్స్ ఎగ్స్ కూటివ్ పోస్టుల భర్తీకి అభ్యర్థులకు ఇంటర్వ్యూ లు నిర్వహించనున్నారన్నారు. ఈ పోస్టులకు ఇంటర్, డిప్లొమా, ఐటీఐ, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, అర్హత ఆసక్తి గల యువతీ, యువకులు డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ.ఎన్ఐసి.జిఓవి అనే పోర్టల్ లో రిజిస్టర్ చేసుకొని, ఇంటర్వ్యూకు హాజర్ కావాలని సూచించారు. కంపెనీ హెచ్.ఆర్ ప్రతినిధులు ఈ ఇంటర్వ్యూ తీసుకుంటారని, అదనపు వివరాలకు ఫోన్. నెంబరు: 7386809422 కు సంప్రదించవచ్చని ఆమె సూచించారు.

# ఏండ్లు గడుస్తున్న పూర్తవని రోడ్డు పనులు

● అనర్థాలు జరగక ముందే రోడ్డు పనులు పూర్తి చేయాలి
● బిజెపి మండల అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్



బిజెపి మండల అధ్యక్షుడు మహిపాల్ ముదిరాజ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డు పనులు పూర్తి చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కుల్కచర్ల బిజెపి మండల అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ...గత పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో రెండు సంవత్సరాలుగా అర్ధంతరంగా రోడ్డు పనులు నిలిచిపోయాయన్నారు. కుల్కచర్ల ప్రధాన చౌరస్తా నుండి చిన్న గేటు పెట్రోల్ బంక్ వరకు కాంట్రాక్టర్ రోడ్డును ఒక పక్క వేసి మరోపక్క వదిలేయడంతో షాపుల్లోకి దుమ్ముదులిపోవడంతో వ్యాపారస్తులు అనారోగ్యానికి గురికావడమే కాకుండా షాపులు నడవక షాప్ రెంటులు కూడా కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఇకనైనా నూతన ప్రభుత్వం స్పందించి వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని అన్నారు. లేని యెడల బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్దం కావాలి

★ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి



కుల్కచర్ల మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఆ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. మండలంలోని పార్టీ కార్యకర్తలు అందరూ కూడా ధైర్యంగా ఉండాలని గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, ఆంజనేయులు,బిచ్చయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా సవరణలను వెంటనే చేపట్టాలి

★ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గాదె మైపాల్ ముదిరాజ్



తాసిల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గాదె మైపాల్ ముదిరాజ్

కుల్కచర్ల మేజర్ న్యూస్(డిసెంబర్15)ః ఓటర్ల జాబితా సవరణ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గాదె మహిపాల్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రమేష్ కుమార్ ఓటరు సవరణ గురించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలో గల 8 పోలింగ్ బూతుల ఓటర్ల జాబితా సరి లేనందునఒక పోలింగ్ బూత్‌లో ఉండవలసిన వ్యక్తి పేరు ఇంకొక పోలింగ్ బూతులల్లో ఉండడం జరిగింది.అదేవిధంగా ఒక వ్యక్తి పేరు రెండు మూడు బూతులలో ఉండడం జరిగిందనివార్డు వైజ్‌గా సరిచేయాలని తాసిల్దార్ కు విజ్ఞప్తి చేస్తూ మండల భారతీయ జనతా పార్టీ పక్షాన మెమోరాండం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ మండలం అధ్యక్షులు గుడాల వెంకటేష్, సీనియర్ నాయకులు నీరటి కర్ణయ్య, వార్డు సభ్యులు కాటన్ పల్లి మహిపాల్, మండల ట్రెజరర్ కొండ ఆంజనేయులు, బూత్ కమిటీ అధ్యక్షులు మల్లేష్, రామచంద్రయ్య,బోరకొండ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఛైర్మన్‌గా నాగరాజు యాదవ్ బాధ్యతలు స్వీకరణ



పిఎసిఎస్ వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న నాగరాజ్ యాదవ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః కుల్కచర్ల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఇంచార్జి ఛైర్మన్‌గా వైస్ ఛైర్మన్ నాగరాజు యాదవ్ నియమింపబడ్డారు. శుక్రవారం సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నాగరాజు యాదవ్ భాధ్యతలను స్వీకరించారు. ఇంతకు ముందు కుల్కచర్ల ప్రాథమిక సహకార సంఘ ఛైర్మన్‌గా ఉన్న బుయ్యని మనోహర్ రెడ్డి తాండురు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికకావడంతో వైస్ ఛైర్మన్ అదనపు భాధ్యతలను అందజేస్తూ శుక్రవారం పాలకమండలితో తీర్మాణాన్ని చేశారు. ఖాళీ అయిన డైరక్టర్ స్థానం నుండి కొత్త అభ్యర్థిని ఎన్నుకున్న అనంతరం పాలక వర్గ ఎన్నిక నిర్ణయం మేరకు కొత్తవారిని ఎన్నుకునే ప్రక్రియ కొనసాగనున్నది. అప్పటివరకు ప్రస్తుతం వైస్ ఛైర్మన్‌గా ఉన్న నాగరాజు యాదవ్ ఛైర్మన్ భాధ్యతల ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ బక్కారెడ్డి, డైరక్టర్లు విజయ్కుమార్, కొండయ్య, సత్యమ్మ, రత్నమ్మ, నర్సింలు, క్రిష్ణయ్య, హమ్లా నా యక్, ఆశన్న, భీమయ్య, పెద్ద అంజిలయ్య, సార నర్సింలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన చైర్ పర్సన్ మంజుల రమేష్



పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ మంజుల రమేష్

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15)ః తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. శుక్రవారం పట్టణ అభివృద్ధిలో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో వికారా బాద్ మున్సిపల్ పరిధిలోని 30వ వార్డు ఇంద్రానగర్, 20వ వార్డు రాజీవ్ గృహక ల్ప కాలనీలలో నీటి సరఫరా పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు బోండాల సువర్ణ, జైదుపల్లి మురళి, చందర్ నాయక్, కమిషనర్ జాకీర్ అహ్మద్, నాయకులు రంగరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 15): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల 33 / 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, ఇతర నిర్వాహణ పనుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దుద్యాల, ఆలేడ్, హస్నాబాద్, లగచర్ల, అల్లిఖాన్‌పల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మృతుడి అంత్యక్రియలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం



మర్పల్లి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15)ః మర్పల్లి మండల పరిధిలోని గణపూర్ గ్రామానికి చెందిన ఎగమామిది రవి (42) సంవత్సరాలు గురువారం మృతి చెందాడు. అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి శుక్రవారం రవి అంత్యక్రియలకు రూ. 5 వేలు పంపించగా స్థానిక నాయకులు మృతుడి ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్‌కే ఆర్ పంపిన 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో లాలు, శ్రీనివాస్, రాము గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో జడ్పి నూతన భవనం

- అంగన్వాడీ, మహిళ భవనాలు పూర్తి చేయాలి
- ఇంజినీర్లకు జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి ఆదేశం



జెడ్పి అధికారులతో మాట్లాడుతున్న జెడ్పి చైర్‌పర్సన్ సునితా రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15)ః వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరిలోగా జడ్పి నూతన భవనం నిర్మాణం పూర్తి చేయాలని జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో రూ. 10 కోట్లతో నిర్మిస్తున్న జడ్పి భవన పనులను సునీతారెడ్డి పరిశీలించారు. అనంతరం జడ్పిలో పీఆర్ ఇంజినీర్లతో సమీక్షించారు. కొత్త ఏడాది ఫిబ్రవరి చివరిలో వందశాతం పనులు పూర్తికావాలని సూచించారు. అలాగే జిల్లాలో మంజూరైన అంగన్వాడీ, డ్వాక్రా భవనాల నిర్మాణాలు కూడా త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే జడ్పి అతిథి గృహాల నిర్మాణాలు పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత కాలవ్యవదిలో పూర్తి చేయాలన్నారు. పాత ఎంపీడీఓ కార్యాలయాల మరమ్మతులు కూడా కంప్లీట్ చేయాలని సూచించారు. పనుల్లో నాణ్యత పాటించకుంటే గుత్తేదార్లపై, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రంలో జడ్పి సీఈఓ జానకీరెడ్డి, డిప్యూటీ సీఈఓ శుభాషిణి, పీఆర్ ఈఈ ఉమేష్, డీఈఈలు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్‌లో నమోదు కాని పత్తి పంట వివరాలు ధ్రువీకరణ పత్రం ద్వారా కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15)ః పత్తి పంట సాగు వివరాలు ఆన్ లైన్‌లో నమోదు కాని పక్షంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) ధ్రువీకరణ పత్రం ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. రైతుల పంటల వివరాలు ఆన్లైన్లో లేనట్లయితే రైతు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు వివరాలతో వ్య వసాయ విస్తరణ అధికారిని సంప్రదించాల ని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి సంయుక్తంగా పంట పొలాలను పరిశీలించి ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధ్రువీకరణ పత్రాన్ని పరిగణలోకి తీసుకొని జిన్నింగ్ మిల్లు వద్ద సిసిఐ వారు పంట కొనుగోలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ నిబంధనలు అర్హులైన పోడు మరియు కౌలు రైతులకు వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. పత్తి కొనుగోలు విషయంలో రైతులు ఏ విధమైన ఆందోళన చెందవతన్నారు. పత్తి కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా...

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 15) : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ గ్రామానికి చెందిన పలువురు వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఆయన నివాసానికి చేరుకుని శాలువా, పూలమాలలతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపుకోసం పని చేసిన కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, సాధ్యమైనంత వరకూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభ్యున్నతికి పాటు పడుతూ గ్రామాభివృద్ధిలో పాలుపంచుకున్నప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసే నాయకుడు వీర్లపల్లి శంకర్ అని, ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందడం ఎంతో సంతోషకర మని వివరించారు. అదేవిధంగా వీర్లపల్లి శంకర్‌కు మంత్రి పదవి రావాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అజ్మద్ బాబా, దేవయ్య, అనంతం, యాదయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



పూడూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది నర్సింగ్ రావు పేర్కొన్నారు మండల పరిధిలోని సోమనుగుర్తి గ్రామంలో పరిగి న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ... చట్టం ఎవరికి చుట్టం కాదు ఇక్కడ అందరూ సమానమేనని తెలిపారు. సమాజంలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని ఉపోద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంధ్య భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, న్యాయవాదులు గౌస్ పాషా ,వేణుగోపాల్, నసీర్ కోర్టు సిబ్బంది గ్రామ పెద్దలు వివేకానంద రావు, సత్యనారాయణ, వెంకటయ్య, సాయన్న, అశోక్ కుమార్, కారోబార్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటపై నిలబడాలి

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
- ఫార్మాసిటిని రద్దు చేయడం కాదు
- రైతుల వద్ద సేకరించిన భూములను ఇవ్వాలి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 15): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయదలుచుకున్న గ్రీన్ ఫార్మాసిటిని రద్దు చేస్తానని తెలిపారని,ఫార్మాసిటికి సేకరించిన భూములను రైతులకు అప్పగించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గ్రీన్ ఫార్మాసిటీ స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెగా టౌన్ షిప్ పేరుతో ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగానికి తెరలేపారని విమర్శించారు. ఫార్మాసిటి ఏర్పాటు చేస్తే ఈప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అభించేవన్నారరు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు చేసుకునే బదులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రైతులకు భూములు వెనుకకు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. రైతులకు న్యాయం చేయని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేగరంగుల జంగయ్య, యువజన విభాగం నాయకుడు బొక్క దీక్షిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవం పెంచిన సీఎం రేవంత్ రెడ్డి

ఆర్.గోవర్ధన్ రెడ్డి



దోమ,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15)ః తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా ఒక దళిత సామాజిక వర్గానికి సంబంధించిన గడ్డం ప్రసాద్ నియమించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి దోమ మండల్ యూత్ ప్రెసిడెంట్ ఆర్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ ప్రభుత్వం కూడా దళితులకు పెద్ద పదవులు ఇవ్వకుండా దళితున్ని అనగ తొక్కిన సందర్భాలే ఉన్నాయన్నారు. అదేవిధంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేశాడని గుర్తు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితునికి అసెంబ్లీ స్పీకర్ పదవి ఇచ్చి దళితుల ఆత్మగౌరవం పెంచినందుకు ధన్యవాదాలు తెలిపారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15) : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం గుర్తించి అధికారికంగా నామినేటెడ్ పదవి ఇచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్ గతంలో విద్యార్థుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పని చేసి ఎన్నో కార్యక్రమాలు విజయవంతం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెచ్చిన యువ నాయకుడిగా నామినేటెడ్ పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నాయని స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు.

## ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైన ఉపేక్షించేది లేదు

### – తహశీల్దార్ జి.కృష్ణ



అక్రమంగా నిర్మించిన ఇండ్లను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 15) : ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని, చట్టపరంగా చర్యలు ఉంటాయని తహశిల్దార్ జి.కృష్ణ హెచ్చరించారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 378లో ఎన్నికల సమయంలో అక్రమంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను తహశిల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో ఆర్ఐ సాయి రామ్, రెవెన్యూ సిబ్బందితో కలసి జేసిబి సహాయంతో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎక్కడికక్కడా ప్రభుత్వ భూములో నిర్మాణాలు చేపట్టారని, ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గకుండా ప్రభుత్వ భూములు పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పేదలు మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ భూములలో ఇండ్లు నిర్మాణం చేసుకొని నష్టపోవద్దని, ప్రభుత్వ భూములను అక్రమిస్తే ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15)ః శుక్రవారం ఓటర్ నమోదుపై (స్పెషల్ సమ్మర్ రివిజన్) వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2024 జనవరి 1 నాటికి 18 ఏళ్ళు వయస్సు నిండిన వారందరూ తప్పనిసరిగా ఓటరుగా పేరు నమోదు చేసుకునేలా చూడాలని అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ బూత్ వారీగా విస్తృతస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. 1300 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను కూడా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. వలస పోయిన, మరణించిన ఓటర్లు గుర్తించి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్ గుర్తింపు కార్డులో చిరునామాలో మార్పులు చేర్పులు ఉంటే సరి చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్లు తమ ఓటును వేరే ప్రాంతాలకు మార్చుకునే అవకాశం ఉన్నందున వాటిపై కూడా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని ఆయన వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మినారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు

## ★ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి హనుమంతరావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15)ః సామూహిక, వ్యక్తిగత విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాస్థాయిలో వేడుకలు నిర్వహించి విజేతలను రాష్ట్రస్థాయికి పంపించాల్సి ఉంటుందని ఈనేపథ్యంలో ఈ నెల 23వ తేదీన అంబేద్కర్ భవన్ వికారాబాద్ లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఉదయం 9 గంటల నుంచి పోటీలు ప్రారంభం కానుండగా, ప్రతిభ చూపిన యువజన కళాకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. యువజనోత్సవాల్లో పాల్గొనే కళాకారులు 15 నుంచి 29 ఏళ్ల వయసులోపు ఉండాలి. జిల్లాస్థా యిలో ప్రథమ స్థానం సాధించిన కళాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన కళాకారులను జనవరి 12 నుంచి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నారు. ప్రదర్శనలు జానపద నృత్యం (ఫోక్ డ్యాన్స్ ఒక్కో బృందంలో 10 మంది మాత్రమే ఉండాలి. ప్రదర్శనలో జానపద నృత్యాలు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి. ప్రదర్శనకు 15 నిమిషాల సమయం మాత్రమే ఇస్తారు.జానపద నృత్యం (ఫోక్ డ్యాన్స్ సోలో) ఒక్కో బృందంలో ఐదుగురు మాత్రమే ఉండాలి. నృత్య ప్రదర్శన సమయం 7 నిమిషాలు మాత్రమే. జానపద గేయాలు(ఫోక్ సాంగ్ గ్రూప్) ఒక్కో బృందంలో అందరు కలిపి 10 మంది వరకు మాత్రమే ఉండాలి. సినిమా పాటలను అనుమతించరని, ప్రదర్శన సమయం 7 నిమిషాలు మాత్రమే. జానపద గేయాలు (ఫోక్ సాంగ్ సోలో) ఒక్కో బృందంలో ఐదుగురు మాత్రమే ఉండాలి. గ్రూప్ విభాగాల్లో మొత్తం యువకులు లేదా యువతులు లేదా యువతీ యువకులు ఉండవచ్చు. వాయిద్య పరికరాలు వారే తెచ్చుకోవాలని, లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యమిస్తారన్నారు.

**వ్యక్తిగత ప్రదర్శనలు**

**వ్యాసరచన పోటీలు**

(స్టోరీ రైటింగ్) ఎంపిక చేసిన అంశంపై ఆంగ్లంలో 60 నిమిషాల్లో రాయాల్సి ఉంటుంది. ఒకసారి ఎంపిక చేసిన అంశం మార్చేందుకు వీలులేదు పోస్టర్ మేకింగ్ (పెయింటింగ్) చేసేందుకు 90 నిమిషాల సమయం ఇస్తారు. ఏ3 సైజ్ పేపర్ మీద మాత్రమే వేయాలి. పెయింటింగ్ సామగ్రి తెచ్చుకోవాలి.

**వకృత్వ పోటీలు:**

అభ్యర్థులు లాటరీ ద్వారా ఎంపిక చేసిన అంశంపై ఆంగ్లంలో 3 నిమిషాల్లో మాట్లాడాలి ఫొటోగ్రఫీలో పాల్గొనేవారు రెండు ఫొటోగ్రాఫ్స్ మొబైల్, కెమెరాతో పాటు ప్రింట్లు తీసుకురావాలి. ఫొటో 1 ఎంబీకి తక్కువ కాకుం డా 2 ఎంబీకి ఎక్కువ కాకుండా చూడాలి. ప్రగ తిశీల్ భారత్, ఆత్మ నిర్భర్ భారత్, యోగా, క్రీడలు, శారీరక శ్రమ, ప్రకృతి దృశ్యం వంటి అంశాలలో ఫొటోగ్రఫీ పోటీలు ఉంటాయి.

**యువక్రితి:**

యువతీ, యువకులకు దేశంలోని వివిధ ప్రాంతాల హస్తకళలను అర్థం చేసుకునేం దుకు అభినందించేదుకు ప్రత్యేక అవకాశం ఇస్తారు. హస్తకళలు, వస్త్రాలు, వ్యవసాయ ఉత్పత్తుల కేటగిరీలో గరిష్టంగా ఇద్దరిని ఎంపిక చేస్తారు. యువజనోత్సవాల్లో పాల్గొనాలనుకునే ఔత్సాహికులు ఈ నెల 19వ తేదీలోగా వివరాలు అందజేయాలన్నారు. పేరు, పుట్టినతేదీ. వయసు, ఆధార్ కార్డు, అడ్రస్, ఫోన్ నంబర్ ప్రదర్శనల వివరాలను dysovikarabad@gmail.com కు మెయిల్ చేయాలి. జిల్లా యువజన క్రీడలశాఖ కార్యాలయం (ఐడీఓసీ 2 రెండవ అంతస్తు – 15)లో స్వయంగా కూడా అందజేయవచ్చు. వివరాలకు 9676638201 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ ద్వారా విద్యాబోధన చేయాలి

## ● ఎంఈవో హబిబ్ హైమద్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 15)ః పాఠశాలల్లో విద్యా ర్థులకు ఎఫ్ఎల్ఎ న్ ద్వారా విద్యాబోధన చే యాలని కుల్కచర్ల ఎం ఈవో హబీబ్ హైమద్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తొలిమెట్టుకు అనుగుణంగా విద్యాబోధన చేయాలని అన్నారు. తొలిమెట ద్వారా విద్యార్థులకు వివిద పద్ధతులను ఉపయోగించి విద్యను అందించాలని తెలిపారు. పాఠశాలలో బోధిస్తున్న ఎఫ్ఎల్ఎన్ పద్ధతులను యాప్‌లో నమోదు చేశారు. దీంతో పాటు ఉపాధ్యాయులు పాఠశాలకు సక్రమంగా సమయానికి హాజరుకావాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వివాహాది కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



వివాహాది కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 15): కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన బోయ సతీశ్ సోదరి వివాహాది కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. శుక్రవారం మోమిన్‌పేట్ మండలం ఎన్కతలలో జరిగిన వివాహాది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, ఇబ్రహిం, వెంకటేశ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# శిక్షణ కార్యక్రమాలతో ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందుతుంది : ప్రొ.విష్ణుమూర్తి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 15): విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక విషయాలపై ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించడానికి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని అనురాగ్ యూనివర్సిటీ డీన్ ప్రొ.జి.విష్ణుమూర్తి అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో అంతర్జాతీయ ఐసిఎసిఐఐ–2023 సదస్సులో భాగంగా అనురాగ్ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం–స్ప్రింజర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రికాన్ఫరెన్స్ శుక్రవారం విష్ణుమూర్తి ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌లో ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్‌పై స్మార్ట్‌బ్రిడ్జ్ సీనియర్ డెవలపర్ భరద్వాజ్, బిగ్ ఇమేజ్ డేటా ప్రాసెసింగ్ యూసింగ్ డీప్ లెర్నింగ్‌పై డా.యు.యస్.యన్.రాజు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్స్, స్టార్ బ్రిడ్జి క్లౌడ్ సర్వీసెస్ తదితర అంశాలపై విద్యార్థులకు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డా.యం.శ్రీదేవి, కోక న్వీనర్ డా.జి.బాలకృష్ణ, కార్యక్రమ సమన్వయకర్తలు డా.శివప్రసాద్, డా.బాలరాజు, డా.ప్రభాకర్‌రాజు, ఉజ్వల, డా.టి.శ్యాంప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో బ్లూ క్రాస్ సంస్థ సహకారంతో వీధి కుక్కల నివారణకు చర్యలు

## – పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



కుక్కలను పట్టుకుంటున్న బ్లూ క్రాస్ సంస్థ సభ్యులు, పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 15) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలుప్రాంతాలలో వీధి కుక్కల బెడద పెరిగిపోయిందని వాటిని అరికట్టడానికి బ్లూ క్రాస్ సంస్థ సహకారంతో వీధి కుక్కల సంతానోత్పత్తి నివారణ చర్యలు తీసుకుంటున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో వీధి కుక్కలతో పిల్లలు, వికలాంగులు, వృద్దులు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుక్కలను అదుపు చేసేవిధంగా హైదరాబాద్ బ్లూ క్రాస్ సంస్థ వారి సహకారంతో కుక్కలను పట్టుకొని ఉత్పత్తి నివారణ కేంద్రానికి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, పోచారం మాజీ ఉపసర్పంచ్ అకిటీ బాల్‌రెడ్డి, నాయకులు భైర ఐలయ్య, కొమ్ముల ప్రశాంత్, విఘ్నేష్, బ్లూ క్రాస్ సభ్యులు ప్రవళిక, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



తిరుపతిరెడ్డికి పుష్పగుచ్చం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 15):

సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డిని కాంగ్రెస్ నాయకులు కలిశారు. హైదరాబాద్‌లో ఆయన నివాసంలో పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో కొడంగల్ నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని వారు ఆకాంక్షించారు.

## కొండ్రిగానిబోడ్ తాండలో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 15): కడ్తాల్ మండలం కొండ్రిగాని బోడ్‌తాండలో శుక్రవారం అయ్యప్ప గురుస్వాములు బిక్కు, చందర్‌ల ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తులు , గురుస్వాములు, వార్డుసభ్యులు గణేష్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డిని నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. సాయంత్రం మాలధారణ భక్తుల ఇరుముడుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తాండవాసులు, అయ్యప్ప మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ రద్దు.. టౌన్ షిప్ ఏర్పాటు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం
- ఎమ్మెల్యే సహకారంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు
- డిసిసి జనరల్ సెక్రెటరీ ముచ్చర్ల సంపత్



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 15): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ రద్దు చేయడం హర్షనీయం డిసిసి జనరల్ సెక్రెటరీ ముచ్చర్ల సంపత్ కృాఎతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం అనంతరం ఆయ మాట్లాడుతూ మండల పరిధిలో నకర్త మేడిపల్లి లో రైతుల పోరాట ఫలితంగా ఫార్మాసిటీ రద్దు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులను ప్రజలను ఇబ్బందులకు గురిచేసి భూములు గుంజుకొని అనేక ఇబ్బందులు పెట్టిందన్నారు. రైతులను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ ప్రభుత్వం రియల్ వ్యాపారం చేసిందన్నారు. అటువంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నాలుగ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మసిటి రద్దవుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి ఫార్మసిటి రద్దు చేయడంతో హర్ష వ్యక్తం చేశారు. రైతులు మరియు ప్రజలు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఇది ప్రజల విజయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చిరెడ్డి. కొండల్ రెడ్డి.కనమోని గణేష్. మధుకర్ రెడ్డి. తాండ్ర మహేష్. కందుకూరి బాలరాజ్. గోదాస్ నరసింహ. జంగయ్య. బండరాజు. మహేష్ .గణేష్. క్రాంతి .ఆరెపల్లి శ్రీశైలం .మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## యువతి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్15): యువతి అదృశ్యం అయిన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ పహాడీ షరీఫ్ జామ్ జామ్ వాటర్ ఫిల్టర్ సమీపంలో నివసించే నసీన్ ఉనిస్సాకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.శుక్రవారం ఉదయం ఐదు గంటల సమయంలో ఉనిస్సా చిన్న కుమార్తె సనా ఉనిస్సా, వయసు 17 సంవత్సరాలు ఆమె తల్లి డ్యూటీ కి వెళ్ళినప్పుడు ఇంట్లో ఉంది. అయితే అదే రోజు 5:30 గంటలకు ఆమె తమ్ముడు సమీర్ ఆమెకు ఫోన్ చేసి తన చిన్న కూతురు ఇంట్లో కనిపించడం లేదని చెప్పాడు. వెంటనే ఆమె డ్యూటీ ముగించుకొని ఇంటికి వచ్చి చూడగా, ఆమె చిన్న కూతురు ఇంట్లో కనిపించలేదు. ఈ విషయంపై చుట్టుపక్కల ప్రాంతాల్లో,బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. అయితే తన ఇంటి సమీపంలో ఉన్న అర్షద్ ఖాన్ అనే వ్యక్తి పై అనుమానం వ్యక్తం చేస్తూ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టారు.

# వ్యవసాయంతో పాటు తేనెటీగల పెంపకం చేపట్టి అధిక దిగుబడులు పొందాలి..

## తేనెటీగల పెంపకం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు .. డా.జెల్ల సత్యనారాయణ





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 15):రైతులకు తేనే టీగల పెంపకన్ని వ్యాపార దృక్పథంతో చేస్కోవడం వల్ల మంచి లాభాలు ఘటించవచ్చుని డి.ఎస్.ఎ డా.జెల్ల సత్యనారాయణ తెలిపారు.అఖిల భారత సకాశేరుకాల చీడల యాజమాన్యం ఆధ్వర్యంలో నేషనల్ బీ కీపింగ్ , హనీ మిషన్లో భాగంగా రైతులు , యువతకు 7 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది .ఈ కార్యక్రమానికి డి.ఎస్.ఎ డా.జెల్ల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై వ్యవసాయంలో తేనే టిగాల పాత్ర వాటి సంరక్షణ గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వ్యవసాయంతో పాటు తేనే టీగాల పెంపకం చేపట్టి అధిక దిగుబడులు పొదలన్నారు.డా.వి.రవీందర్ రెడ్డి ప్రధాన శాస్త్రవేత హెడ్ మాట్లాడుతూ... తేనే టీగలు పంటలలో పర పరగా సంపర్కం చేయడంలో ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ – హెడ్ – బ్రీడింగ్ డా.సి.వి.సమీర్ కుమార్ , డా.వి.సునీత , శాస్త్రవేత్త , డా.అరుణ శ్రీ , శాస్త్రవేత్త ,ఇతర సిబంది, వివిధ జిల్లాల నుండి విచ్చేసిన 25 మంది రైతులు, యువతకు శిక్షణ పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రైతులు తమ తమ అభిప్రాయాలను తెలియజేస్తూ.. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించడం ద్వారా రైతులు తీనేటీగల నుండి కూడా నికర లాబాలు పొందుతారని అబిప్రాయంవ్యక్తంచేశారు.

# మంత్రులను కలిసిన చేవెళ్ల నాయకులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 15) : తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, సీతక్క, ఎమ్మెల్యే శ్రీహరియాదవ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధుయష్కీ, మహేష్‌గౌడ్‌లను శుక్రవారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భీంభరత్, పీసీసీ ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల మండల పార్టీ ఉపాధ్యక్షులు పాండుయాదవ్, పల్గుట్ట మాజీసర్పంచ్ నర్సింలు, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ పెంటారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా సౌకర్యం రూ.10లక్షలకు పెంచిందన్నారు. 100రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటిలు పక్క అమలు చేస్తుందన్నారు.

# కారు ఆటో ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు







ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 15 :

ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం రాత్ర కారు ఆటో ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళ్తున్న టీఎస్ 07 హెచ్ టీ 5152 నంబర్ కారును ఆమనగల్లు నుంచి కోనాపూర్ వెళ్తున్న ఏపీ 22 ఎక్స్ 7347 నెంబర్ గల ఆటో అజాగ్రత్తగా నడుపుకుంటూ అతివేగంగా వెళ్లి కోనాపూర్ గేట్ రోడ్డు మూల మలువు వద్ద కారును ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన కృాఎష్ణమ్మ, రాజేష్ లు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే అంబులెన్స్ లో ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి సంఘటనపై కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.